అక్రమ నిర్మాణాలపై సీపీఎం ఆందోళనలు

సీపీఎం మండల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పోచారం,ఫిబ్రవరి19: పోచారం మున్సిపాలిటీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై సీపీఎం నాయకుల యకులు చింతల యాదయ్య, ఎన్.సబితల ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టాలని బుధవారం జరిగిన మండల సీపీఎం సమావేశంలో నిర్ణయించారు.పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో రెండు రోజుల దీక్షను చేపట్టి జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అనంతరం హైడ్రాకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సీపీఎం నాయకులు వివరించారు.

టెక్‌ఫార్మా సంప్రతి 2025 ప్రారంభం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ డీ.వీ.ఆర్. మోహన్‌రెడ్డి

పోచారం,ఫిబ్రవరి19: పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం టెక్‌ఫార్మా సంప్రతి 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సైయింట్ లిమిటెడ్ పౌండర్ చైర్మన్ డాక్టర్ డి.వి.ఆర్. మోహన్‌రెడ్డి పాల్గొని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. కళాశాల వైస్ చైర్మన్ నల్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ప్రజెంటేషన్,యాప్ ఎక్స్‌పో,షార్ట్ ఫిలిం,వివిధ రకాల ఈవెంట్‌లను నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి.వి కృష్ణారెడ్డి డీన్‌లు,ప్లేస్‌మెంట్ అధికారులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏఐతో అద్భుతాలు సాధించవచ్చు

మాట్లాడుతున్న జైపూర్ ఎన్ఐటీ సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ రమేశ్

మేడ్చల్, ఫిబ్రవరి 19: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో అద్భుతాలు సాధించవచ్చని జైపూర్ ఎన్ఐటీ సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ రమేశ్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం సీఎస్‌సీ, ఏఐఎంఎల్ అండ్ ఆర్ అండ్ డి సెల్ ఆధ్వర్యంలో 'ఏఐ ఫార్ సెక్యూరిటీ అండ్ సెక్యూరిటీ ఫార్ ఏఐ, డిజిటల్ ట్విన్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె శీలత, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డాక్టర్ అమజాన్ షేక్, డాక్టర్ వెంకట్, పీఆర్ఓ రవి సుధాకర్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ సమాచారం 1908కి ఇవ్వండి

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

రామంతపూర్, ఫిబ్రవరి 19: తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సహకారంతోఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారాన్ని చేపట్టారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా ఒక రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఎన్ఎస్పీ సీఐ రాంప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్ బాధిత కేసులను వాటి పరిణామాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ సంబంధించిన ఎలాంటి సమా చారం ఉన్నా1908కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె విజయ్‌కుమర్,ఎన్ఎస్ఎస్ పీవో జె.విశ్వనాథ్‌కుమార్, సీఐ ఎల క్షన్‌రెడ్డి, ఎస్సై చిరంజీవి,అకాడమిక్ కోఆర్డినేటర్ కె.గీత, డా.జి. తిరుపతయ్య, అధ్యాపకులు డా.సీహెచ్‌సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్‌కుమార్, డా.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

కుషాయిగూడలో భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షిస్తున్న వాటర్ వర్క్స్ ఏజీఎం సతీష్, మేనేజర్ సందీప్, స్థానికులు

చర్లపల్లి, ఫిబ్రవరి 19:కాప్రా సర్కిల్ పరిధిలో చేపట్టిన తాగు నీటిపైప్‌లైన్,భూగర్భ డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలని వాటర్ వర్క్స్ ఏజీఎం సతీష్ సూచించారు. కుషాయిగూడలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన వాటర్‌వర్క్స్ మేనేజర్ సందీప్, స్థానిక కాలనీవాసులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, రైల్వే బోర్డు సభ్యులు లక్ష్మణ్‌గౌడ్, వెంకటేశ్వర్లు, నాధం,బ్రహ్మచారి, గణేశ్‌గౌడ్, నందు, రాజు, శ్రీకాంత్, నవీన్, రామకృష్ణ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

విద్య, గృహరుణాల లక్ష్యాలను పూర్తి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 19:విద్య, గృహరుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, డీసీసీ చైర్మన్ విజయేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా ఆర్థిక సంవత్సర ముగింపులోగా విద్య, గృహరుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో అన్ని బ్యాంకులు రుణాలు అందజేసి 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. వార్షికరుణప్రణాళిక (ఏసీపీ) కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ పథకాలు, ఎజెండా అంశాలు మొదలైనవాటిని సమీక్షించారు. 2025-26 సంవత్సరానికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరపత్రాలను విజయేంద్ర రెడ్డి ఆవిష్కరించారు. జిల్లాకు సంబంధించిన ప్రభుత్వ ప్రయత్నానికి ఆ కాశీ విశ్వనాథుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌బీర్లఐలయ్య టీపీసీసీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి. తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ మేయర్ అజయ్ యాదవ్, నాయకులు నరసింహారెడ్డి, నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కిశోర్‌గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

బ్యాంకర్లకు అదనపు కలెక్టర్ ఆదేశం

2025-26 పీఎల్‌పీని అదనపు కలెక్టర్ ప్రారంభించారు.పంట ఉత్పత్తి, నిర్వహణ,మార్కెటింగ్ కోసం రూ. 469.66 కోట్లు, వ్యవసాయం,అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్‌లోన్ రూ.893.53 కోట్లు, వ్యవసాయం మౌలిక సదుపాయాలు కోసం రూ.246.31 కోట్లు, అనుబంధ కార్యకలాపాలు కోసం రూ.1383.58 కోట్లు,సూక్ష్మ చిన్న,మధ్యతరహా సంస్థలు (ఎంఎస్ఎంఈ) కోసం రూ.23042.33కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగ రుణాలు రంగాలు విద్య హౌసింగ్ సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెన్యూవబుల్ ఎనర్జీ మొదలైనవి కోసం రూ.2121.73 కోట్లు సహా జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.28157.15 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసింది.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం అఖిల్ పున్నా, ఎల్డీఎం శివప్రసాద్, ఆర్‌బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, బ్యాంక్ జిల్లా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ ప్రజల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తాం

- 18 నెలల్లో ఉప్పల్, ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ పనులు పూర్తి చేస్తాం
- విగ్రహ ప్రతిష్ఠాపనలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

పీర్జాదిగూడ ఫిబ్రవరి 19: రానున్న 18 నెలల్లో ఉప్పల్,ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులను పూర్తి చేసి బోడుప్పల్ ప్రజల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ కేశవనగర్ కాలనీలో నిర్వహించిన శ్రీఅన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రికి వేద బ్రాహ్మణులు పూర్ణకుంభం, మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో నిరుపేదలందరికీ ఇల్లు కట్టాస్తామన్నారు. ప్రజా

మూడుచింతలపల్లిలో 24న జాబ్ మేళా

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 19: మూడుచింతలపల్లిలో ఈనెల 24న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఈ.జి. ఎమ్.ఎమ్. జిల్లా ద్వారా యువకులకు 24న ఉదయం 10:30 గంటలకు పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించే జాబ్ మేళాకు ఫార్మసీ, సవిత రోడ్ ట్రాన్స్ పోర్ట్ ప్రై.లిమిటెడ్, జియో టెక్నాలజీస్, నిర్మాణ్ (శిక్షణ & ఉపాధి)ట్రేడ్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులు హాజరై వారి కంపెనీలలో గల వివిధ ఉద్యోగాలకు ఎంపిక నిర్వహిస్తారని చెప్పారు.

యువతకు స్ఫూర్తి ఛత్రపతి శివాజీ

వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయనగర్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

జోన్‌బృందం: ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం ఉప్పల్, మేడ్చల్,మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటాలు, విగ్రహాలకు పలువురు పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు చోట్ల అన్నదానంతో పాటు అక్కడక్కడ ర్యాలీలు తీశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయనగర్‌లో స్థానిక యువత, కాలనీవాసుల నిర్వహించిన బైక్ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ గొప్పయోధుడని, నేటి యువత శివాజీ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

- ఘనంగా శివాజీ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, ప్రజలు
- పలు చోట్ల అన్నదానం, యువత ర్యాలీలు

దేవరయాంజల్‌లో ప్రహరీ కూల్చివేత

సిటీబ్యూరో, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ): శామీర్‌పేట మండలం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజల్‌లోని ఓ కాలనీలో రహదారికి అడ్డుగా నిర్మించారంటూ ఓ వెంచర్‌కు చెందిన ప్రహరీని హైడ్రా సిబ్బంది కూల్చేశారు. దళితవాడకు వెళ్లే దారులు మూసేస్తూ తిరుమల కాలనీ వెంచర్ నిర్వాహకులు ప్రహరీని నిర్మించారంటూ హైడ్రా ప్రజావాణిలో స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో వారి ఫిర్యాదును, సంబంధిత పత్రాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు హైడ్రా సిబ్బంది ఈ ప్రహరీని కూల్చేసినట్లు హైడ్రా కార్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది. దళితవాడకు వెళ్లడానికి దారులు మూసుకొని పోవడంతో అంబులెన్స్‌లు, ఫైరింజన్లు, ఇతర వాహనాలు లోపలికి వచ్చే పరిస్థితి లేకుండా ఉందని స్థానికులు హైడ్రాకు చెప్పారు. దీనిపై స్పందించిన హైడ్రా బృందం ప్రహరీని కూల్చేసినట్లు అధికారులు తెలిపారు.

బండారి పద్మకు ఘన నివాళి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి పద్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు.

మల్లాపూర్, ఫిబ్రవరి 19: చీర్యాలలోని బండారి వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకట్‌రెడ్డి సతీమణి బండారి పద్మ దశదినకర్మకు స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హాజరై బండారి పద్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ సంజయ్,మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లుశ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, శ్రీధర్, మాజీ పీసీసీ అధ్యక్షుడు రుద్రరాజు, ఈనాడు దినపత్రిక ఎడిటర్ డివిన్ ప్రసాద్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూబీ పనులను వెంటనే పూర్తి చేయాలి

రైల్వే అధికారికి వినతి పత్రం సమర్పిస్తున్న మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్

మేడ్చల్, ఫిబ్రవరి 19: మేడ్చల్ పట్టణంలో రైల్వే ట్రాక్ వద్ద నిర్మిస్తున్న ఆర్‌యూ బీ పనులను వెంటనే పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్ రైల్వే అధికారికి వినతి పత్రం సమర్పించారు. బుధవారం మేడ్చల్ రైల్వే స్టేషన్‌ను సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ సందర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ వినతి పత్రం సమర్పించి, ప్రజలు పడుతున్న బాధలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మేడ్చల్-గిర్మాపూర్ మధ్యలో జరుగుతున్న ఆర్‌యూబీ నిర్మాణంలో తీవ్ర జాప్యం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్కూలు, కాలేజీ బస్సులు, అంబులెన్స్‌ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు వెళ్లాలంటే 10 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుందని వివరించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆర్ యు బి ని వినియోగంలోకి తీసుకోవాలని ఆయన కోరారు. ఇందుకు జిఎం సానుకూలంగా స్పందిస్తూ పైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మల్కం తరహాలో చెరువుల సుందరీకరణ

ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతాం..వాకింగ్ ట్రాక్‌లు..చిన్నారుల కోసం ఆట పరికరాలు..జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

హెచ్ఎండీఏ, ఇరిగేషన్ అధికారులతో కలిసి మియాపూర్ పటేల్ చెరువును పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్ ,ఫిబ్రవరి 19: శేరిలింగంపల్లి జోన్ లో తటకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మల్కం చెరువు తరహాలో గంగారం, పటేల్ కుంట చెరువులను అభివృద్ధిపరిచి ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి బుధవారం పటేల్ కుంట ,గంగారం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎండీఏ నిధులతో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ చర్యలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. చెరువుల విస్తీర్ణం గుర్తించి చుట్టూ పటిష్ట మైన బండ్ ఏర్పాటు, లాన్, వాకింగ్ ట్రాక్, అందమైన విద్యుత్ లైట్లు, చిన్నారులకు ఆట పరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి సమర్థమైన ప్రణాళికలను రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. చెరువుల సుందరీకరణ, అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగా న్యాయపరమైన అంశాలన్నింటినీ పరిష్కరించి ముందుకు సాగాలని ఆదేశించారు. మాల్స్ ,హాల్స్ లకు ప్రత్యామ్నాయాలుగా పచ్చదనంతో ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీకరణ చేస్తామన్నారు. ప్రతి చెరువును పిక్నిక్ స్పాట్‌గా మలచి శేరిలింగంపల్లి జోన్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేలా చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు .వీటి పర్యవేక్షణ పై ఏర్పాటు చేసిన అధికారులు విలువైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా విజిలెన్స్ పెట్టాలని, చెరువుల పరిసరాలలో నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేయకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,, ఏసీపీ నాగిరెడ్డి టీపీఎస్ లు కార్తీక్, శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రవి, డిఈ దుర్గాప్రసాద్ ,ఇరిగేషన్ డీ ఈ నళిని, శివకుమార్ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ నళిని, ఏఈ పావని, డీసీ ముకుందరెడ్డి ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చిన్నదామర చెరువు పరిశీలన

దుండిగల్: దుండిగల్‌లోని చిన్నదామర చెరువును ఇరిగేషన్ అధికారులు బుధవారం స్థానికులతో కలిసి పరిశీలించారు. చిన్నదామర చెరువులో ఇటీవల మురుగునీరు కలుస్తుండడంతో స్థానికులు అలుగును ఓపెన్ చేశారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు చెరువులు సందర్శించారు. త్వరలోనే చెరువు నీటిలో మురుగునీరు చేరకుండా చర్యలు చేపడతామన్నారు.

ఆక్రమణల కూల్చివేత

బాచుపల్లి రోడ్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

దుండిగల్, ఫిబ్రవరి 19:నిజాంపేట విలేజ్, బాచుపల్లి రోడ్డులోని నిజాంపేట్ కమాన్ నుంచి గోకరాజు రంగరాజు కళాశాల చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన డబ్బాలు, ఇతర వాణిజ్య సముదాయాలను మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం తొలగించారు.

అల్లాపూర్: అల్లాపూర్ డివిజన్ పరిధి కామునిచెరువు కట్టను ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 908లో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని గుర్తించిన అధికారులు.. బుధవారం కూల్చివేశారు.

పాలమూరు బిడ్డలకు అండగా ఉంటా

మియాపూర్, ఫిబ్రవరి 19: హైదరాబాద్ నగరానికి వలస వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ జన్మభూమికాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబై, పుణె నగరాల్లోనే కాకుండా దేశ విదేశాల్లో అనేక ఆకాశహర్మ్యాలను నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలి పని చేసుకొని జీవించే నిస్వార్థ జీవులు పాలమూరు వాసులన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసముంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలు, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇటు వంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంఘం సభ్యులకు, పాలమూరు వాసులకు అండగా ఉంటానని అన్నారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘానికి తన ద్వారా 5 లక్షల రూపాయలు నిధిని సమకూరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు ఎంఏ కరీం, గోపాస్ రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, దాసరి కుర్మయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

అన్నం వండలేదన్నందుకు..

పూర్ణిమ సమల్(ఫైల్)

జవహర్‌నగర్, ఫిబ్రవరి 19: అన్నం వండలేదని భర్త మందలించడంతో మనస్తాపం చెందిన ఓ భార్య అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి యాప్రాల్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్ఓ సైదయ్య కథనం ప్రకారం... యాప్రాల్ ప్రాంతంలో సుధాన్సు లెంక, భార్య పూర్ణిమ సమల్‌తో కలిసి నివాస ముంటున్నారు. ఓం శ్రీ అపార్ట్‌మెంట్స్‌లో ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 2023లో ప్రేమ వివాహం చేసుకున్న సుధాన్సు లెంక, భార్య పూర్ణిమ సమల్ అన్యోన్యంగా ఉన్నారు. ఈనెల 16న పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన భర్త సుధాన్సు లెంక అన్నం ఎందు కు వండ లేదని భార్యను అడగటంతో ఇద్దరి మధ్య గొడవ చోటుచేసుకుంది. మరు సటి రోజు ఇంటికి వచ్చిన భర్త సుధాన్సు లెంక మళ్ళీ పనులకు వెళ్ళాడు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన పూర్ణిమ సమల్(23)ఈనెల17న ఇంటి నుంచి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. భర్త సుధాన్సు లెంక జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం

మియాపూర్: మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు గుర్తుతెలియని మృతదేహం లభ్యమయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. మియాపూర్ మెట్రో స్టేషన్ పార్కులో ఓ వ్యక్తి పడి ఉన్నట్లు మియాపూర్ పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా ఆ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు .అతడి వద్ద ఎలాంటి సమాచారం లభ్యం కాలేదు. మియాపూర్ న్యూ ఆఫీస్ పెట్ ఆదిత్య నగర్ మెయిన్ రోడ్ లోని ముందు ఓ వ్యక్తి పడి ఉన్నాడని మియాపూర్ పోలీసులకు సమాచారం రాగా, పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆ వ్యక్తి సుమారు రెండు రోజుల కిందట మృతి చెందినట్లు దుర్వాసన వస్తుండడం గమనించారు .ఆ వ్యక్తి వివరాలు తెలియరాలేదు. దర్యాప్తు చేపట్టారు.

బాలిక అదృశ్యం

మాదాపూర్: ఓ బాలిక ఇంట్లో నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఈ సంఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై ఎన్‌వీ రమణ తెలిపిన వివరాల ప్రకారం.... మంజు దేవి, అమిత్ పర్వానిలకు ముగ్గురు కుమారులు, ఓ కుమార్తె జుగుని(10) సంతానం. బతుకుతెరువు నిమిత్తం గత కొన్ని సంవత్సరాల కిందట మాదాపూర్‌కు వలస వచ్చి గుడిసెలో నివాసముంటున్నారు. ఈ నెల 16న జుగుని తల్లి పని నిమిత్తం ఊరికి వెళ్లింది. తన తల్లి ఇంట్లో లేని సమయంలో లో జుగుని ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఈనెల 18 న ఊరి నుంచి తన ఇంటికి వచ్చిన తల్లి మంజు దేవికి కూతురు ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల వారిని అడిగింది. ఆచూకీ దొరకకపోవడంతో మంజు దేవి తన కూతురు అదృశ్యమైనట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

22 నుంచి ఆస్తి పన్ను పరిష్కార వేదికలు

మియాపూర్: ఆస్తి పన్ను ముగింపు సహా సంబంధిత సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుంచి చందానగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను పరిష్కార వేదికలను నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 22, వచ్చేనెల 1, 8 15, 22, 29 తేదీల్లో సర